ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 16.05.2024 సమయం:13:10 గంటలు

ముఖ్యాంశాలు

1. కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా బీఆర్ ఎస్ పార్టీ ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టింది.
2. రాష్ట్రంలోని 10 విశ్వవిద్యాలయాలకు కొత్త ఉప కులపతుల నియామకాలకు సెర్చ్ కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
3. కాళేశ్వరం ప్రాజెక్టులోని అన్నారం , సుందిళ్ల బ్యారేజీలకు మరమ్మతులు చేసి , వాటిని జూన్ 10 వ తేదీ లోగా పునరుద్ధరించాలని జస్టిస్ పీసీ ఘోష్ అధికారులకు సూచించారు.
4. రాష్ట్ర మంత్రి వర్గం ఎల్లుండి సమావేశం అవుతుంది. ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న పలు పెండింగ్ అంశాలపై కేబినెట్ చర్చిస్తుంది.

**ADD KCR BRS NIRASANA GANGULA**

కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టింది. అందులో భాగంగ కరీంనగర్ లో శాసనసభ్యుడు గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసి, అన్ని రకాల ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ

ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచే  రైతు వ్యతిరేక విధానాలు అమలు చేస్తోంది అని ఆయన మండిపడ్డారు.( PTC KRMNR)

## ADD KCR  BRS NIRASANALU

మంచిర్యాల జిల్లా కేంద్రంలో మాజీ      శాసన సభ్యుడు దివాకర్ రావు ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా     దివాకర్ రావు మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన వెంటనే ధాన్యానికి   500 రూపాయలు బోనస్ చెల్లిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం    ఇప్పుడు సన్న రకాల ధాన్యానికి మాత్రమే బోనస్ ఇస్తామనడం మోసమేనని విమర్శించారు.( PTC MNCL)

## WGL ADDL COLLECTOR ON DHANYAM

ధాన్యం కొనుగోళ్లలో 1010 ఏ గ్రేడ్ ధాన్యాన్ని  కామన్ గ్రేడ్ కింద తీసుకునే మిల్లర్ల పై ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి          చెప్పారు. ఈరోజు ఆమె    ఖానాపురం మండలంలోని బుధరావుపేట  ,  ఖానాపురం, ఐనపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ రైతులతో మాట్లాడి కొనుగోలు ప్రక్రియలో  ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.  ధాన్యం కొనుగోలు సమయంలో  తరుగు తీయొద్దని, గ్రేడింగ్ విషయంలో మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించవద్దని               ఆమె సూచించారు.( PTC WGL)

## TS  KISAN CONGRESS CHAIRMAN

రాష్ట్రంలో  నకిలీ పత్తి విత్తనాలు అమ్మే వ్యాపారస్తులు, కంపెనీలు తమ తీరు మార్చుకోవాలని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ హెచ్చరించింది. కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్ రెడ్డి ఈరోజు హైదరాబాద్ లో విలేకరులతో    మాట్లాడుతూ... విత్తన కంపెనీలు అమ్మే నకిలీ విత్తనాలతో తెలంగాణ రైతులు ప్రతి ఏటా  తీవ్రంగా నష్టపోతున్నారని, రైతులు ఏ విత్తనం కొనుగోలు చేసిన విత్తనాలు అమ్మిన డీలర్ నుండి అన్ని వివరాలతో        తప్పకుండా  రసీదు తీసుకోవాలని సూచించారు. (MSL)

## VICE CHANCELLORS

రాష్ట్రంలోని 10 విశ్వవిద్యాలయాలకు కొత్త ఉప కులపతుల నియామకాలకు సెర్చ్ కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అభ్యర్థుల దరఖాస్తులను సెర్చ్ కమిటీలు పరిశీలించి ఒక్కో వర్సిటీకి ముగ్గురు ప్రొఫెసర్ల చొప్పున ఎంపిక చేసి.. ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గవర్నర్‌కు పంపిస్తాయి. గవర్నర్ ఆమోదించిన తర్వాత.. వీసీల నియామకాలపై ప్రభుత్వం నుంచి అధికారిక ఉత్తర్వులు వెలువడతాయి. ప్రస్తుత నెలాఖరులోగా కొత్త వీసీల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి.. నియామక ఉత్తర్వులు జారీ చేస్తామని రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపారు.**(DESK)**

## KALESWARAM PC GHOS COMMISSION

కాళేశ్వరం ప్రాజెక్టులోని అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు మరమ్మతులు చేసి, వాటిని జూన్ 10 వ తేదీ లోగా పునరుద్ధరించాలని జస్టిస్ పీసీ ఘోష్ అధికారులకు సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణ జరపటానికి ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ నేతృత్వంలో న్యాయ విచారణ కమీషన్ ఇటీవల రాష్ట్రంలో పర్యటించి.. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి లేఖ రాశారు. ఆయన లేఖతో బ్యారేజీల పునరుద్ధరణకు తీసుకునే చర్యలపై NDSA మధ్యంతర నివేదిక ఇచ్చింది. ఆ నివేదికను పరిశీలించిన జస్టిస్ ఘోష్.. అన్నారం , సుందిళ్ల బ్యారేజీలకు మరమ్మతులు, పునరుద్ధరణ పనులు జూన్ 10కల్లా పూర్తికావాలని తాజాగా అధికారులకు సూచించారు. మేడిగడ్డ బ్యారేజీ మరింత దెబ్బతినకుండా నష్టనివారణ చర్యలు తీసుకోవాలన్నారు.**(DESK)**

## DENGUE RALLY WNP

ప్రజలు తప్పనిసరిగా డ్రై డేను పాటించడం ద్వారా డెంగ్యూ వ్యాధిని నివారిం చావచ్చని వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయచంద్రమోహన్ అన్నారు. ఈ రోజు జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవంలో భాగంగా వనపర్తిలో డెంగ్యూ నివారణ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. పాలిటెక్నిక్ కళాశాల నుండి డాక్టర్ అంబెడ్కర్ చౌరస్తా వరకు జరిగిన

ర్యాలీలో నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు, ఏఎన్ఎంలు, హెల్త్అసిస్టెంట్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు. **(PTC WNP)**

**ADD DENGUE MNCL**

మంచిర్యాల జిల్లాలో డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందకుండా నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. ఈ రోజు ఆయన కలెక్టరేట్ లో జిల్లా మలేరియా అధికారి , జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనితతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. **(PTC MNCL)**

**CABINET MEETING**

రాష్ట్ర మంత్రివర్గం ఎల్లుండి సమావేశం అవుతుంది. ఉభయ తెలుగు రా ష్ట్రాల మధ్య ఉన్న పలు పెండింగ్ అంశాలపై కేబినెట్ చర్చిస్తుంది. రెండు రాష్ట్రాల మధ్య ఉన్న పెండింగ్ అంశాలపై సమగ్ర నివేదిక తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అదే విధంగా రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లపై కేబినెట్ చర్చించే అవకాశం ఉంది. తెలంగాణ ప్రత్యేక రా ష్ట్రంగా ఏర్పడిన జూన్ 2 తరువాత హైదరాబాద్ లో ఆంధ్రప్రదేశ్ కి కేటాయించిన భవనాలను అధీనంలోకి తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఉద్యోగుల బదిలీలు వెంటనే పూర్తి చేయాలని , విద్యుత్ సంస్థల బకాయిల వివరాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు.**(DESK)**

**MLC ELECTION NLG COLLECTOR**

వరంగల్-ఖమ్మం-నల్లగొండ జిల్లాల పట్టపద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉపఎన్నికను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని , ఇందుకు ఆయా పార్టీలు కూడా సహకరించాలని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. ఆమె నిన్న నల్గొండలో విలేకరులతో మాట్లాడుతూ... 12జిల్లాల పరిధిలో విస్తరించి ఉన్న ఈ ఎమ్మెల్సీ ఉపఎన్నికకు సంబంధించి 4లక్షల 71వేల 806 మంది ఓటర్లకు గాను మొత్తం 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని తెలిపారు.**(PTC NLG)**

## ADD MLC ELECTIONS WGL

వరంగల్ –ఖమ్మం-నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నిక కోసం వరంగల్ జిల్లాలో 59 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య ఒక ప్రకటనలో వెల్లడించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో భాగంగా 65 జంబో బాక్సులు , 48 పెద్ద బాక్సులు సిద్ధం చేశామని తెలిపారు.**(PTC WGL)**

## KAVITHA BAIL PITEETION

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో సీబీఐ నమోదు చేసిన కేసులో బెయిల్ కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చే శారు. జస్టిస్ స్వర్ణకాంత శర్మ ధర్మాసనం ఈరోజు పిటిషన్ ను విచారించనుంది. ఇప్పటికే ఈడీ కేసులో బెయిల్ కోసం ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై ఇదే ధర్మాసనం గత శుక్రవారం విచారించి ఈడీ సమాధానం కోరుతూ నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈనెల 24కి వాయిదా వేసింది. **(DESK)**

## WEATHER RAINS

రాష్ట్రంలో రాగల నాలుగు రోజులు భారీ వర్షాలు కురవచ్చని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. వర్షాలు పడే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. కొన్నిచోట్ల మాత్రం ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఈ రోజు ఆకాశం మేఘావృతమై ఉంటుందని , సాయంత్రం ఈదురుగాలులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.**(DESK)**

## COLLEGE ADMISSIONS RJ SRCL

ఈ విద్యా సంవత్సరంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో అర్హులైన
ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, దివ్యాంగులు, మైనార్టీలు.. కార్పొరేట్ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాల

కోసం ఈ నెల 30 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు మూడు కళాశాలలను ఎంపిక చేసుకోవాలని , దరఖాస్తు సయమంలో సంబంధిత సర్టిఫికెట్లను కూడా జత చేయాలని ఆయన సూచించారు.**(PTC RJ SRCL)**

## WOMENS TRAINING

మహిళలకు ఉపాధి కల్పనలో భాగంగా మగ్గం ఎంబ్రాయిడరీ వర్క్ ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సంగారెడ్డి స్టేట్ బ్యాంక్ గ్రామీణ ఉపాధి కల్పన శిక్షణ సంస్థ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈనెల 20 నుండి మగ్గం ఎంబ్రాయిడరీ వర్క్ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. 45 ఏళ్లు లోపు ఉన్న ఆసక్తి గల మహిళలు , తెల్ల రేషన్ కార్డు , 4 పాస్ పోర్టు సైజ్ ఫోటోలతో సంగారెడ్డి బైపాస్ రోడ్డులోని స్టేట్ బ్యాంకు ఉపాధి శిక్షణ కేంద్రంలో సంప్రదించవచ్చని తెలిపారు. **(PTC SANGAREDDY)**